

RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
వార్తా పత్రిక

విలేకరులు కావలెను
తెలుగు భాషపై పట్టు స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన
యువత యువకులకు జర్నలిస్ట్‌గా పనిచేసేందుకు సదావకాశం
న్యూస్ వార్ దిన పత్రిక
నూతన ఒరవడి ప్రత్యేక కథనాలతో మీ ముందుకు వస్తున్న న్యూస్‌వార్ దిన పత్రికలో
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,నియోజకవర్గాలు, మండల కేంద్రాలల్లో
వార్తాసేకరణకు విలేకరులు కావలెను ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించండి.
94409 91979

నల్లగొండ | epaper.news war.com | బుధవారం 27, మే 2026 | సంపుటి :16 సంచిక :59 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00



2 లో..

### లొంగిపోయిన మావోయిస్టు

# దంపతులు.. చెక్కులు అందజేసిన డీజీపీ

**దేశవ్యాప్తంగా 47 మంది మావోయిస్టులు ఇంకా అజ్ఞాతంలో**

**మీరు లొంగిపోతే ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని బెనిఫిట్స్**

మావోయిస్టు పార్టీలో పసునూరి నరహరి అలియాస్ సంతోష్ కీలక పాత్ర పోషించారని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. నాలుగున్నర దశాబ్దాలుగా ఆ పార్టీలో ఆయన ముఖ్య భూమిక పోషించారని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో మీడియా ఎదుట నర హరితో పాటు ఆయన భార్య ధనమ్మను పోలీసులు ప్రవేశపె ట్టారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 47 మంది మావోయిస్టులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నట్లు గుర్తించామన్నారు.

### యురేనియంను అమెరికాకు

# అప్పగించాలి లేదా నాశనం చేయాలి..



## ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్..

అమెరికా-ఇరాన్ మధ్య జరుగుతున్న శాంతి చర్చల్లో అణు కార్యక్రమం కీలకాంశంగా మారింది. శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవాలని అమెరికా కోరుతుండగా, అందుకు ఇరాన్ పూర్తిగా అంగీకరించడం లేదు. తాజాగా ఇరాన్ అణు కార్యక్రమంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ వద్ద ఉన్న అధికంగా శుద్ధి చేసిన యురేనియంను అమెరికాకు అప్పగించాలని, లేదంటే అంతర్జాతీయ పర్యవేక్షణలో పూర్తిగా ధ్వంసం చేయాలని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ అణు కార్యక్రమం ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశముందని ట్రంప్ హెచ్చరించారు.

వార్త 2లో




## హైదరాబాద్‌లో కొత్తగా మరో జీసీసీ కేంద్రం

నగరంలో కొత్తగా మరో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్(జీసీసీ) కేంద్రం ఏర్పాటు కానుంది. రీజెనరాన్.. తొలి విదేశీ జీసీసీకి తెలంగాణ ఎంపిక అయింది. మంగళవారం హైదరాబాద్‌లో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో రీజెనరాన్ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వీరి మధ్య ఒప్పందం ఖరారైంది. హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్‌గా రీజెనరాన్ అభివృద్ధి చేయనుంది.

2



2

## బీఆర్ఎస్ కోసమే బీజేపీ రైతు యాత్ర: ప్రభుత్వ విప్ వేముల వీరేశం

బీజేపీ నాయకులు చేపట్టిన రైతు యాత్రపై ప్రభుత్వ విప్ వేముల వీరేశం తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈరోజు(మంగళవారం) సీఎల్పీ మీడియా హాల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ నాయకులు చేసేది దద్దమ్మల యాత్ర అంటూ వ్యాఖ్యానించారు.

### మజ్లిస్ ఒత్తిడితో

# జీహెచ్ఎంసీని మూడు ముక్కలు చేశారు..

- డివిజన్ల ఏర్పాటుపై అధికారులకు క్లారిటీ లేదు..
- ఇందిరమ్మ ఇళ్లపేరుతో ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ మోసం
- రియల్ ఎస్టేట్ రంగం కుదేలు..
- నీటి సరఫరా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం
- రేవంత్ సర్కార్‌పై రామచందర్‌రావు ధ్వజం



ఇందిరమ్మ ఇళ్లపేరుతో ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తోందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తోందని ధ్వజమెత్తారు. ఈరోజు (మంగళవారం) కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడారు. కేసీఆర్ హయాంలో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేశారని ఆరోపించారు.

వార్త 2లో

### మహిళల ఉన్నతే

# తెలంగాణ ప్రగతి

- మహిళలను సంపద సృష్టించే శక్తిగా తీర్చిదిద్దుతున్నాం
- మహిళల ఆదాయం పెరిగితే కుటుంబం బలపడుతుంది
- జూన్ 5వ తేదీన మహిళలకు సీఎం ఆర్టీసీ బస్సులు అందజేస్తారు
- సఖి నివాస్‌లో 150 మంది మహిళలకు వసతి సౌకర్యం
- మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క



మహిళలను సంపద సృష్టించే శక్తిగా తీర్చిదిద్దుతున్నామని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. మహిళల ఆదాయం పెరిగితే కుటుంబం బలపడుతుందని పేర్కొన్నారు. ఈరోజు (మంగళవారం) బంజారాహిల్స్‌లో సఖి నివాస్ వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. జూన్ 5వ తేదీన మహిళలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ బస్సులు అందజేస్తారని తెలిపారు. మహిళా సంఘాల సోలార్ ప్లాంట్లను రేపు (బుధవారం) డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మధిరలో ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

వార్త 2లో

## తండాలకు వచ్చి కాంగ్రెసోళ్లు మాయ మాటలు చెప్పారు: హరీష్ రావు



హైదరాబాద్:

సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ లంబాడీలను పట్టించుకోలేదని బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆరోపించారు. మాజీ సిఎం కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తండాలను గ్రామపంచాయితీలు చేశారని అన్నారు. ఇందిరాపార్క్ దగ్గర లంబాడా పోరాట హక్కుల పోరాట సమితి మహాధర్నా జరిగింది. హరీష్ రావు పాల్గొన్న సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఇదే ఇందిరాపార్క్ దగ్గర తెలంగాణ రాకముందు చాలా ధర్నాలు అయ్యాయని, హమారా తండామే, హమారే రాజ్ కోసం పోరాటం చేశారని తెలియజేశారు. ఏండ్ల తరబడి పోరాటం చేశారని, అనేక సార్లు తాను ధర్నాలో పాల్గొన్నానని, 3వేల తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చిన ఘనత కెసిఆర్ ది అని కొనియాడారు. కాదని.. లంబాడాల ఆత్మగౌరవ పోరాటం అని హరీష్ రావు పేర్కొన్నారు.



2

## అన్నా డీఎంకేలో ఆగని తిరుగుబాటు.. మరో ఎమ్మెల్యే రాజీనామా

### నాయకత్వ మార్పుపై అధిష్ఠానం సమన్లు..

# ఢిల్లీలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్

2



కర్ణాటకలో నాయకత్వ మార్పు అవకాశాలపై ఊహాగానాల నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆయన డిప్యూటీ డీకే శివకుమార్ ఢిల్లీ చేరుకున్నారు. పార్టీ అధిష్ఠానం సైతం నాయకత్వ మార్పుపై ఇంతవరకూ పెదవి విప్పనప్పటికీ దీనిపై చర్చించేందుకు సీనియర్ నేతలిద్దరినీ ఢిల్లీకి రావాల్సిందిగా పిలిచింది.

# యురేనియంను అమెరికాకు అప్పగించాలి లేదా నాశనం చేయాలి..

## ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్..

న్యూస్‌వార్ ప్రతినిధి

అమెరికా–ఇరాన్ మధ్య జరుగుతున్న శాంతి చర్చల్లో అణు కార్యక్రమం కీలకాంశంగా మారింది. శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవాలని అమెరికా కోరుతుండగా, అందుకు ఇరాన్ పూర్తిగా అంగీకరించడం లేదు. తాజాగా ఇరాన్ అణు కార్యక్రమంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ వద్ద ఉన్న అధికంగా శుద్ధి చేసిన యురేనియంను అమెరికాకు అప్పగించాలని, లేదంటే అంతర్జాతీయ పర్యవేక్షణలో పూర్తిగా ధ్వంసం చేయాలని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ అణు కార్యక్రమం ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశముందని ట్రంప్ హెచ్చరించారు. అధిక శుద్ధి చేసిన యురేనియం ద్వారా అణ్వాయుధాల తయారీ సాధ్యమవుతుందని, అందుకే దీనిపై కఠిన చర్యలు అవసరమని పేర్కొన్నారు. అమెరికా జాతీయ భద్రతను కాపాడేందుకు అవసరమైతే మరింత కఠిన నిర్ణయాలు తీసుకుంటామని కూడా చెప్పారు. కాగా, తమ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవడానికి ఇరాన్ అంగీకరించినట్టు వార్తలు వస్తున్నాయి. తాము ఆణ్వాయుధం కోసం వెంపర్లాడడం లేదని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ఇటీవల వ్యాఖ్యానించారు. తాజాగా, ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో ఇరాన్ ఎలా స్పందిస్తుందో చూడాలి.



# లొంగిపోయిన మావోయిస్టు దంపతులు.. చెక్కులు అందజేసిన డీజీపీ

### దేశవ్యాప్తంగా 47 మంది మావోయిస్టులు ఇంకా అజ్ఞాతంలో

### మీరు లొంగిపోతే ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని బెనిఫిట్స్

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

మావోయిస్టు పార్టీలో పసునూరి నరహరి అలియాస్ సంతోష్ కీలక పాత్ర పోషించారని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. నాలుగున్నర దశాబ్దాలుగా ఆ పార్టీలో ఆయన ముఖ్య భూమిక పోషించారని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో మీడియా ఎదుట నరహరితోపాటు ఆయన భార్య ధనమ్మను పోలీసులు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 47 మంది మావోయిస్టులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నట్లు గుర్తించామన్నారు. అందులో తెలంగాణాకి చెందిన వారు ముగ్గురు,



ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు ఒకరు, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు 15, జార్ఖండ్ 13, ఒడిశాకు చెందిన 15 మంది ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని వివరించారు. 2024 నుండి ఇప్పటి వరకు 822 మంది మావోయిస్టులు లొంగిపోయారని పేర్కొన్నారు. వీరంతా మొత్తం 334 ఆయుధాలతో తెలంగాణా పోలీసులు ఎదుట లొంగిపోయారని చెప్పారు. ఇక తెలంగాణా పోలీసులు ముందు లొంగిపోయిన ఒడిశాకి చెందిన మావోయిస్టులను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించామని పేర్కొన్నారు. మన రాష్ట్రానికి చెందిన మావోయిస్టులను త్వరలో వారి గ్రామాలకు వెళ్లి స్వయంగా కలుస్తానని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. తెలంగాణాకు చెందిన కేంద్ర కమిటీ సభ్యుడు ముప్పాళ్ల లక్షణరావు అలియాస్ గణపతితోపాటు జాడే రత్న బాయి అలియాస్ సుజాత, వార్త శేఖర్ అలియాస్ మంగు లొంగిపోవాలని ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ విజ్ఞప్తి చేశారు. మీరు లొంగిపోతే ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని బెనిఫిట్స్‌తోపాటు సదుపాయాలు కల్పిస్తామని అజ్ఞాతంతో ఉన్న మావోయిస్టులకు డీజీపీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మే 12వ తేదీన పోలీసుల ఎదుట నరహరి, ఆయన భార్య లొంగిపోయారు. వారిని ఈ రోజు మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. 2026, మార్చి 31వ తేదీ నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ చేపట్టింది. ఈ సందర్భంగా వందల సంఖ్యలో మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. అలాగే పలువురు మావోయిస్టులను అరెస్ట్ చేశారు. మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలు నిరంతరాయంగా చేపట్టిన కూంబింగ్ కారణంగా భారీ సంఖ్యలో మావోయిస్టులు మరణించారు. ఇక ప్రభుత్వం ఎదుట లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం ప్రకటించిన రివార్డు లు అందజేశారు. దీంతో దేశంలో దాదాపుగా మావోయిస్టు పార్టీ ప్రాబల్యం దాదాపుగా తగ్గిపోయింది.

# హైదరాబాద్‌లో కొత్తగా మరో జీసీసీ కేంద్రం

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

నగరంలో కొత్తగా మరో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్(జీసీసీ) కేంద్రం ఏర్పాటు కానుంది. రీజెనరాన్.. తొలి విదేశీ జీసీసీకి తెలంగాణ ఎంపిక అయింది. మంగళవారం హైదరాబాద్‌లో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో రీజెనరాన్ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వీరి మధ్య ఒప్పందం ఖరారైంది. హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్‌గా రీజెనరాన్ అభివృద్ధి చేయనుంది. క్లినికల్ ట్రయల్స్, ఏఐ, డేటా సైన్స్ సేవలను జీసీసీ అందించనుంది. దీంతో తెలంగాణలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల సంఖ్య 450కి చేరనుంది.జీసీసీల కేంద్రంగా దేశంలో హైదరాబాద్ రెండో స్థానంలో నిలిచింది. దీని ద్వారా బయోటెక్, ఏఐ రంగాల్లో హైదరాబాద్‌కు ఆదరణ పెరుగుతున్నట్లు స్పష్టమవుతోంది. జీనోమ్ వ్యాలీ విస్తరణతో లైఫ్ సైన్సెస్‌కు మరింత బలం చేకూరనుంది. గ్రీన్ ఫార్మా సిటీతో కొత్త పెట్టుబడులకు ఊతం ఇచ్చినట్లు అవుతోంది. రీజెనరాన్ జీసీసీ ఏర్పాటుతో భారీగా ఉద్యోగావకాశాలు రానున్నాయి. రీజెనరాన్ పెట్టుబడితో తెలంగాణ ప్రతిష్ఠను మరింత పెంచినట్లు అయింది.

# మజ్లిస్ ఒత్తిడితో జీహెచ్ఎంసీని మూడు ముక్కలు చేశారు..

### డివిజన్ల ఏర్పాటుపై అధికారులకు క్లారిటీ లేదు..

### ఇందిరమ్మ ఇళ్లపేరుతో ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ మోసం

### రియల్ ఎస్టేట్ రంగం కుదేలు..

### నీటి సరఫరా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం

### రేవంత్ సర్కార్‌పై రామచందర్‌రావు ధ్వజం

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

ఇందిరమ్మ ఇళ్లపేరుతో ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తోందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశా రు. రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తోందని ధ్వజమెత్తారు. ఈరోజు (మంగళవారం) కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడారు. కేసీఆర్ హయాంలో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు కూడా హైదరాబాద్‌లోని పేద ప్రజలకు అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు.

### డివిజన్ల ఏర్పాటుపై అధికారులకు క్లారిటీ లేదు..

మజ్లిస్ ఒత్తిడితో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేశారని రామచందర్‌రావు దుయ్యబట్టారు. హైదరాబాద్‌లో డివిజన్ల ఏర్పాటుపై ఇప్పటికీ అధికారులకు ఒక క్లారిటీ లేదని చెప్పారు. హైదరాబాద్ నగరంలో ప్రజలు నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజలకు నీటి సరఫరా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని మండిపడ్డారు. ప్రజాసమస్యలను కాంగ్రెస్ నేతలు పక్కదారి పట్టిస్తున్నారని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్‌కు మజ్లిస్ ముఖ్యం కానీ, హైదరాబాద్ ప్రజలు ముఖ్యం కాదని చెప్పుకొచ్చారు. భాగ్యనగరంలో కాలుష్య నియంత్రణలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు.

### రియల్ ఎస్టేట్ రంగం కుదేలు..

కేసీఆర్ హయాంలో రియల్ ఎస్టేట్ పేరుతో జేబులు నింపుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలయ్యిందని అన్నారు. భాగ్యనగరంలో చిన్న వాన పడితే.. నగరం మునిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

# మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి

### మహిళలను సంపద సృష్టించే శక్తిగా తీర్చిదిద్దుతున్నాం

### మహిళల ఆదాయం పెరిగితే కుటుంబం బలపడుతుంది

### జూన్ 5వ తేదీన మహిళలకు సీఎం ఆర్టీసీ బస్సులు అందజేస్తారు

### సఖి నివాస్‌లో 150 మంది మహిళలకు వసతి సౌకర్యం

### మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

మహిళలను సంపద సృష్టించే శక్తిగా తీర్చిదిద్దుతున్నామని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. మహిళల ఆదాయం పెరిగితే కుటుంబం బలపడుతుందని పేర్కొన్నారు. ఈరోజు (మంగళవారం) బంజాంహిల్స్‌లో సఖి నివాస్ వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. జూన్ 5వ తేదీన మహిళలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ బస్సులు అందజేస్తారని తెలిపారు. మహిళా సంఘాల సోలార్ ప్లాంట్లను రేపు (బుధవారం) డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మధిరలో ప్రారంభిస్తారని పేర్కొన్నారు. మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి అని మంత్రి సీతక్క వ్యాఖ్యా నించారు. వర్కింగ్ ఉమెన్స్ భద్రత తమ ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. గ్రామీణ మహిళలకు హైదరాబాద్‌లో సురక్షిత వసతి కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. సఖి నివాస్‌లో 150 మంది మహిళలకు వసతి సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. చిన్నపిల్లలతో వచ్చే తల్లులకు ప్రత్యేక సదు పాయాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. మహిళల భద్రత, వారి గౌరవానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణ పరిమితి పెంచుతున్నట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ కోసమే బీజేపీ రైతు యాత్ర: ప్రభుత్వ విప్ వేముల వీరేశం

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

బీజేపీ నాయకులు చేపట్టిన రైతు యాత్రపై ప్రభుత్వ విప్ వేముల వీరేశం తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈరోజు(మంగళవారం) సీఎల్పీ మీడియా హాల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ నాయకులు చేసేది దద్దమ్మల యాత్ర అంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ నాయకులు డ్రామా చేస్తున్నారని.. యాత్రలు చేసే వాళ్లు వస్తుంటారు, పోతుంటారని అన్నారు. బీఆర్ఎస్ చేసిన దుర్మార్గాల వల్లే ఈ సమస్యలు తలెత్తాయని విమర్శించారు. బీఆర్ఎస్ కోసమే వాళ్ల బీ–టీమ్ బీజేపీ రైతు యాత్ర చేస్తోందని వేముల వీరేశం ఆరోపించారు. 'మీ ప్రోగ్రెస్ కార్డులో మోదీ అటెండెన్స్ కోసమే బీజేపీ ఈ యాత్ర చేస్తోంది' అని ప్రభుత్వ విప్ వ్యాఖ్యానించారు. ధాన్యాన్ని ప్రధాని మోదీతో కొనిస్తామని బీజేపీ నేతలు చెప్పాలని.. ప్రతి గింజను కొనమని ప్రధానిని ఒప్పించాలని సవాల్ విసిరారు. దేశంలో చేతకాని ప్రభుత్వం ఉందని.. ఏమీ చేయలేని బీజేపీ నేతలు పనీపాట లేక యాత్రలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. రైతు వ్యతిరేక పార్టీ బీజేపీ అని అన్నారు. రైతులకు వచ్చిన ఇబ్బందులకు కారణం మేమే అని బీజేపీ నేతలు చెప్పాలన్నారు. రైతుల దగ్గరికి వెళ్లిన బీజేపీ నేతలు.. వారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వంతో ఎలాంటి ఇబ్బంది ఉండదని.. రైతులు పండించిన చివరి గింజ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కొంటుందని ప్రభుత్వ విప్ వేముల వీరేశం స్పష్టం చేశారు.



# అన్నాడీఎంకేలో ఆగని తిరుగుబాటు.. మరో ఎమ్మెల్యే రాజీనామా

చెన్నై: న్యూస్‌వార్ ప్రతినిధి

అన్నాడీఎంకేకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఆ పార్టీకి మరో ఎమ్మెల్యే మంగళవారంనాడు రాజీనామా చేశారు. ఇప్పటికే ముగ్గురు ఎమ్మెల్యేలు పార్టీకి రాజీనామా చేయగా, అంబసముద్ర ఎమ్మెల్యే డాక్టర్ ఎసాక్కి సుబయా తాజాగా తన రాజీనామా పత్రాన్ని అసెంబ్లీ స్పీకర్ ప్రభాకర్‌కు సమర్పించారు. తొలుత నిబంధనలకు అనుగుణంగా లేదని ఆయన రాజీనామాను స్పీకర్ తోసి పుచ్చారు. దాంతో టైపింగ్ చేసిన లేఖకు బదులుగా లిఖిత పూర్వక రాజీనామా పత్రాన్ని స్పీకర్‌కు సుబయా సమర్పించడంతో స్పీకర్ అనుమతించారు. ముఖ్య మంత్రి విజయ్ టీవీకేలో సుబయా చేరే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈనెల 13న అసెంబ్లీలో బలపరీక్ష సందర్భంగా మాజీ మంత్రులు సీవీ షణ్ముగం, ఎస్.పి.వేలుమణి సారథ్యంలోని పలువురు తిరుగుబాటు ఎమ్మెల్యేలు పార్టీ విప్‌ను ధిక్కరించి టీవీకే ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు వేశారు. వీరిలో సుబయా కూడా ఉన్నారు. ఇప్పటికే షణ్ముగం, వేలుమణి వర్గంలోని ముగ్గురు ఎమ్మెల్యేలు మరగతం కుమరవేల్, పి.సత్యభామ, ఎస్.జయకుమార్ అన్నాడీఎంకేకు రాజీనామా చేశారు. ఆ వెంటనే టీవీకే నేత, మంత్రి ఆధవ్ అర్జున్ సమక్షంలో ఆ పార్టీలో చేరిపోయారు. ఇది జరిగిన కొద్ది గంటలకే సుబయా సైతం అన్నాడీఎంకే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. ముందుగా రాజీనామా చేసిన ముగ్గురు అన్నాడీఎంకే ఎమ్మెల్యేలకు వారి నియోజకవర్గాల నుంచే టీవీకే టిక్కెట్ ఇచ్చే అవకాశాలున్నాయని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# నాయకత్వ మార్పుపై అధిష్ఠానం సమన్లు.. ఢిల్లీలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్

న్యూఢిల్లీ: కర్ణాటకలో నాయకత్వ మార్పు అవకాశాలపై ఊహాగానాల నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆయన డిప్యూటీ డీకే శివకుమార్ ఢిల్లీ చేరుకున్నారు. పార్టీ అధిష్ఠానం సైతం నాయకత్వ మార్పుపై ఇంతవరకూ పెదవి విప్పనప్పటికీ దీనిపై చర్చించేందుకు సీనియర్ నేతలిద్దరినీ ఢిల్లీకి రావాల్సిందిగా పిలిచింది. ఈ అంశాన్ని పరిష్కరించి, పార్టీలో ఇరు వర్గాల మధ్య అంతర్గత పోరుకు తెరదించాలని అధిష్ఠానం భావిస్తున్నట్టు పార్టీ వర్గాల సమాచారం.అధిష్ఠానం పిలుపు మేరకు ఇందిరా భవన్ ప్రధాన కార్యాలయానికి నేతలిద్దరూ మంగళవారంనాడు చేరుకున్నారు. అయితే కార్యాలయం వెలుపల మీడియా ముందు చర్చల అంశంపై నాయకులిరువురూ పెదవి విప్పలేదు. నాయకత్వ మార్పు అవకాశాలపై సిద్ధరామయ్యను అడిగినప్పుడు 'ఆ మాట ఎప్పుడూ వినిపిస్తూనే ఉంది కదా' అంటూ సమాధానం దాటవేశారు. కొద్దికాలంలో కర్ణాటక రాజకీయాల్లో తలెత్తిన ప్రతిష్టంభనకు తెరదించేందుకు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, పార్టీ ప్రతినిధి రణ్‌దీప్ సూర్జేవాలా ఇందిరా భవన్‌కు చేరుకున్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు సన్నిహితు లుగా పేరున్న సతీష్ జార్కిహోలి, జి.పరమేశ్వర, హెచ్‌సీ మహదేవప్ప సహా పలువురు మంత్రులు హస్తినకు చేరుకోవడంతో నాయకత్వ మార్పు అంశం మరోసారి ఊపందుకుంది.కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం మే 20వ తేదీతో మూడేళ్ల పాలన పూర్తి చేసుకోవడంతో నాయకత్వ మార్పు అంశం మరోసారి తెరపైకి వచ్చింది. పార్టీ నాయకత్వం ఢిల్లీకి తనను ఆహ్వానించిందని, అయితే ఎజెండా తెలియదని సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ సోమవారంనాడు ధ్రువీకరించారు. 'మంగళవారం మధ్యాహ్నం 11 గంటలకు సమావేశం ఉంది. సబ్జెక్ట్ ఏమిటనేది తెలియదు. కేసీ వేణుగోపాల్ ఫోను చేసి తేదీ, సమయం చెప్పారు' అని వెల్లడించారు. తనను పిలిస్తే ఢిల్లీ వెళ్తానని తొలుత చెప్పిన డీకే శివకుమార్ సైతం ఆ తర్వాత ఢిల్లీకి వెళ్తున్నట్టు ధ్రువీకరించారు. నాయకత్వ మార్పుపై అడిగినప్పుడు 'దాని గురించి తెలియదు, దానిపై వ్యాఖ్యానించ లేను. అది నాపని కాదు' అని ముక్తసరిగా సమాధానం ఇచ్చారు.కాంగ్రెస్ 2023లో కర్ణాటకలో అధికారం చేపట్టినప్పటి నుంచి శివకుమార్‌కు పదోన్నతిపై పలుమార్లు ఆయన వర్గం నేతలు డిమాండ్ చేస్తూ వచ్చారు. అధికారం పంపకాలపై ముఖ్యమంత్రి ఎన్నికకు ముందే ఒక అవగాహన ఉందని నేతలు చెబుతున్నారు. అయితే సిద్ధరామయ్య ఆ వాదనలను తోసిపుచ్చారు. ఐదేళ్లూ తాను అధికారంలో ఉంటానని, అయితే పార్టీ నిర్ణయానికి తాను, శివకుమార్ కట్టుబడి ఉంటామని పలుమార్లు చెప్పారు. కాగా, కర్ణాటక నుంచి నాలుగు రాజ్యసభ స్థానాలకు త్వరలో ఎన్నికలు జరుగనున్నందున దీనిపై కాంగ్రెస్ అధిష్ఠానం తాజా సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. నాలుగు సీట్లలో మూడు సీట్లను కాంగ్రెస్ గెలుచుకునే అవకాశం ఉంది.

వార్తా పత్రిక

**సంపాదకీయం...**

# మళ్లీ యుద్ధమైతే తీవ్రసంక్షోభమే

**అమెరికా-ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం దాదాపు ఖాయం అవుతుందన్న ఆశలు కలుగుతున్న తరుణంలో మళ్లీ ఇరాన్‌పై దాడులకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సిద్ధం కావడం ప్రపంచ దేశాలకు ఆందోళన కలిగిస్తోంది. ఒకవైపు పాకిస్థాన్ సైన్యాధిపతి ఫీల్డ్ మార్షల్ అసీం మునీర్ ఇరాన్ సీనియర్ నేతలతో కీలకాంశాలపై చర్చకు శుక్రవారం రాత్రి టెహ్రాన్ చేరుకోగా, అమెరికాతో సమన్వయంతో పనిచేస్తున్న ఖతార్ దౌత్యబృందం కూడా టెహ్రాన్‌కు విచ్చేసింది. ట్రంప్‌ను ఒప్పించి యుద్ధం ఆపడానికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రంగం లోకి దిగింది. సౌదీ అరేబియా, ఖతార్ ప్రతినిధులతో కలిసి దౌత్యపరమైన చర్చలకు ప్రయత్నిస్తోంది. ఇరాన్ నుంచి మళ్లీ ప్రతిఘటన ప్రారంభమైతే, శత్రుత్వాలు ముదిరితే గల్ఫ్ దేశాల ఆర్థిక పరిస్థితి తీవ్ర సంక్షోభం లోకి కూరుకుపోతుందని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. సైనిక చర్య వల్ల అమెరికా తన లక్ష్యాన్ని సాధించలేదని అమెరికా మిత్రదేశాలు ఈ మూడూ హెచ్చరిస్తున్నాయి. గతంలో ఇరాన్ దాడుల వల్ల తామెంత నష్టపోయామో తెలుసుకున్న యుఎఇ ఇప్పుడు తన వైఖరి మార్చుకుంది.**

గత ఫిబ్రవరిలో ఇజ్రాయెల్ అమెరికా కలిసి ఇరాన్‌పై దాడులకు పాల్పడినప్పుడు ఇరాక్ లోని మిలిటెంట్లను ఇరాన్ రెచ్చగొట్టి గల్ఫ్ దేశాలపై డ్రోన్లతో దాడులు చేయించింది. కొన్ని వేల మంది ప్రాణాలు కోల్పోయారు. రేవు పట్టణాలకు, విద్యుత్ ప్లాంట్ల సౌకర్యాలకు కొన్ని లక్షల కోట్ల డాలర్ల వరకు నష్టం జరిగింది. అందుకనే ఈసారి మళ్లీ అలాంటి పరిస్థితి రానీయకూడదని ఈ దేశాలు ట్రంప్‌ను అభ్యర్థిస్తున్నాయి. ఇరాన్‌తో అమెరికా చర్చలు యథా ప్రకారం సాగుతున్నప్పటికీ ఒక కొలిక్కి రావడం లేదు. ఇరాన్ పూర్తిగా అణ్వాయుధాలను, నిల్వలను విసర్జించాలన్న అమెరికా షరతు వల్లనే చర్చలు అసంపూర్ణమవుతు న్నాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ అణ్వాయుధాలను, అణునిల్వలను విడిచిపెట్టేది లేదని తమ దేశ భద్రతకు అవి అవసరమని ఇరాన్ ప్రతిఘటిస్తోంది. దీంతో ట్రంప్ యుద్ధాన్ని ముగించేందుకు ఒకే ఒక్క నిర్ణయాత్మక భారీ సైనిక ఆపరేషన్ చేపట్టాలని భావిస్తున్నారు. మంగళవారం వరకు చర్చల ద్వారానే పరిష్కారం కనుగొనాలనే ధోరణిలో ఉన్న ట్రంప్ గురువారం రాత్రి నుంచి దాడుల వైపు మొగ్గు చూపుతున్నారు. తన కుమారుని వివాహ కార్యక్రమంలో పాల్గొనాలన్న ఆలోచన విడిచిపెట్టి వైట్‌హౌస్ లోనే ఉంటూ సైన్యాధికారులు, ఇంటెలిజెన్స్ విభాగాలకు చెందిన వారితోనూ చర్చలు జరుపుతున్నారు. అమెరికా ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని ఇరాన్ చెబుతున్నప్పటికీ అమెరికా ఇజ్రాయెల్ మళ్లీ దాడులకు సిద్ధమవుతున్నాయని తెలిసి అప్రమత్తమవుతోంది. స్తంభింప చేసిన తమ ఆస్తులను విడుదల చేయాలని, పోర్టులపై ఆంక్షలు ఎత్తివేయాలని, హార్మూజ్ జలసంధిపై తమ నియంత్రణ ఉండి తీరాలని తదితర డిమాండ్లను తెరపైకి తెస్తోంది. అంతేకాదు తమ దేశ పశ్చిమ ప్రాంతం వైపున్న గగనతలాన్ని మూసివేసింది. సద్విమర్శలే ప్రజాస్వామ్యానికి బలం ఈ నెల 25 వరకు అన్ని విమానాల రాకపోకలను నిలిపివేస్తున్నట్టు తెలియజేసింది. మళ్లీ దాడులు జరిగితే ఆ యుద్ధం కేవలం పశ్చిమాసియాకే పరిమితం కాదని ఇరాన్ హెచ్చరించింది. ఈలోగా ఇరాన్ విదేశాంగ మంత్రి పాకిస్థాన్ విదేశాంగ మంత్రితో శుక్రవారం యుద్ధం ముగింపుకోసం చర్చలు జరిపారు. శుక్రవారం అమెరికా మిత్రదేశమైన ఒమన్ హార్మూజ్ జలసంధి ద్వారా తమ నౌకల రవాణాకు ఛార్జీల వసూలుపై ఇరాన్‌తో చర్చలు జరపడం గమనార్హం. ఈ సందర్భంగా హార్మూజ్ జలసంధి పర్యవేక్షణకు సంబంధించి హద్దుల విషయమై ఒమన్‌తో చర్చించినట్టు ఇరాన్ కొత్తగా ఏర్పాటు చేసిన పర్షియన్ గల్ఫ్ స్ట్రయిట్ అథారిటీ వెల్లడించింది. అయితే హార్మూజ్ జలసంధిపై నౌకల రవాణాకు ఇరాన్ ఛార్జీల వసూలు చేయడాన్ని అమెరికా తీవ్రంగా పరిగణిస్తోంది. హార్మూజ్ జలసంధి మార్గంలో ఇరాన్ టోల్ వ్యవస్థను అమలు చేయడం చట్ట విరుద్ధమని, అంతర్జాతీయ నౌకా రవాణా మార్గంలో రాకపోకలను నిర్ణయించే హక్కు ఏ దేశానికి లేదని, దీన్ని ఏ దేశమూ అంగీకరించ కూడదని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పిలుపునిచ్చారు. ఇటువంటి చర్యలు అమెరికా ఇరాన్ శాంతి చర్చలను మరింత సంక్లిష్టం చేస్తాయన్నారు. హార్మూజ్ జలసంధి మీదుగా రవాణా సాగించే నౌకల నుంచి రూ. 18 కోట్ల వంతున ఇరాన్ ఫీజులు వసూలు చేయడం మొదలు పెట్టినట్టు ఇరాన్ ప్రభుత్వ రంగ మీడియా వెల్లడించింది. నైపుణ్యాలను అందిపుచ్చుకుంటేనే అందలం నియంత్రణ సాధించడానికి, యుద్ధం వల్ల తమకు కలిగిన అపార నష్టాన్ని పూడ్చుకోవడానికి ఈ టోల్ వసూలు చేస్తున్నామని ఇరాన్ చెబుతోంది. ఈ పరిస్థితుల్లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పెద్ద కుమార్తె ఇవాంకా ట్రంప్ హత్యకు కుట్ర జరిగినట్టు, ఆ కుట్ర అమలు చేసే లోపే ఆ ఉగ్రవాది టర్కీలో అరెస్టు కావడం సంచలనం కలిగించింది. దీని వెనుక ఇరాన్ ఇరాక్ పాత్ర ఉన్నట్టు దర్యాప్తులో తేలింది. ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయెల్ దాడులు తిరిగి ప్రారంభమైతే లేదా ఇరాన్ తన దాడులను తీవ్రతరం చేస్తే



ప్రపంచవ్యాప్తంగా చమురు సంక్షోభం మరింత తీవ్రమై, చమురు ధరలు రికార్డు స్థాయిలో పెరిగి, స్టాక్ మార్కెట్లు కుప్పకూలే ప్రమాదం ఉంది. అంతేకాదు ఆహార ధాన్యాల ధరలు, ఎరువుల కొరత దేశీయ మార్కెట్‌లో సామాన్యుడిపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతుంది. గల్ఫ్ దేశాలకు ఎలక్ట్రానిక్స్, టెక్నాలజీ, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులకు తీవ్ర ఆటంకం కలుగుతుంది. ఈ పరిణామాలు అంతర్జాతీయ వాణిజ్యాన్ని, ముఖ్యంగా భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక వ్యవస్థను తీవ్ర మాంద్యం లోకి నెట్టే పరిస్థితి ఏర్పడుతుంది.

# గోదావరి పుష్కరాలకు 10 కోట్ల మంది

## అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు ఉండాలి రాజమహేంద్రిలో అధికారులతో పవన్ సమీక్ష

**రాజమండ్రి,**

గోదావరి పుష్కరాలకు సుమారు 10 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని, అందుకు తగిన విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. గోదావరి పుష్కరాల-2027 ఏర్పాట్లపై పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ క్రమంలో పుష్కరాల ఏర్పాట్లపై రాజమహేంద్రవరం కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు, కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పనులు ఎలా జరుగుతున్నాయని అధికారులను అడిగి డిప్యూటీ సీఎం తెలుసుకున్నారు. ఈ క్రమంలో అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అధికారుల పనితీరుపై డిప్యూటీ సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏడాది వ్యవధిలో రూ. 8,600 కోట్లతో చేపట్టాల్సిన పనులకు ఇంకా డీపీఆర్‌లు ఎందుకు సిద్ధం కాలేదని ప్రశ్నించారు. ఒకే సంవత్సరంలో 7 వేల పనులను ఎలా పూర్తి చేస్తారని నిలదీశారు. ముఖ్యంగా పుష్కరాల నిర్వహణలో టూరిజం శాఖ నుంచి సరైన సన్నద్ధత ఎందుకు కనిపించడం లేదని మందలించారు. ఇష్టానుసారంగా ఖర్చు పెడదామని అనుకుంటే కేంద్రప్రభుత్వం నిధులు ఇవ్వదని స్పష్టం చేశారు. ప్రణాళికాబద్ధంగా, నాణ్యతతో పనులు చేయాలని దిశానిర్దేశర చేశారు. హడావిడిగా పాచిపోయిన సిమెంట్‌తో పనులు చేస్తే అవి కూలిపోతాయని హెచ్చరించారు. గత పుష్కరాల్లో జరిగిన తొక్కిసలాట వంటి ఘటనలు మళ్లీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. గోదావరి పుష్కరాలు అంటే కేవలం రాజమండ్రికే పరిమితం కాదని, 6 జిల్లాల్లోని 274 పంచాయతీల్లో ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని ప్రాంతాల్లో భక్తులకు సమాన సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పుష్కరాల పనుల సన్నద్ధతపై రాష్ట్ర కేబినెట్‌లో చర్చిస్తామని వెల్లడించారు. కేంద్ర నిధుల కోసం ప్రధానమంత్రి




నరేంద్రమోదీ వద్దకు వెళ్లే సమయంలో అన్నివిధాలుగా సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. గోదావరి నదిలో భక్తులు మురికినీళ్లలో స్నానం చేయడం సరికాదని పేర్కొన్నారు. గోదావరి కాలుష్య నివారణకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పరిశు భ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గోదావరి పుష్కరాలను విజయవంతం చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశర చేశారు. అలాగే, తూర్పుగోదావరి జిల్లా అధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో గోదావరి నది కాలుష్యానికి కారణాలపై ఆరా తీశారు. క్లీన్ కృష్ణా, గోదావరి మిషన్ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిశ్రమ వ్యర్థాలు ఎట్టి పరిస్థితుల్లోనూ నదుల్లో కలవకూడదని హుకుం జారీ చేశారు. పరిశ్రమ వ్యర్థాలపై పీసీబీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలుషిత నీరు సాగునీటి కాలువల్లో కలవకుండా చర్యలు చేపట్టాలని మార్గనిర్దేశర చేశారు. మురుగునీటిని శుద్ధి చేశాకే నదులు, కాలువల్లో కలపాలని సూచించారు. మురుగునీటి హాట్ స్పాట్లు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించాలని నిర్దేశిరచారు. కాలుష్య నివారణకు కలెక్టర్లు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీల్లో మురుగునీరు ఎందుకు శుద్ధి చేయట్లేదని ప్రశ్నించారు. మురుగునీటిని నేరుగా పంట కాలువల్లో ఎందుకు కలిపేస్తున్నారని నిలదీశారు. నదిలో, తాగునీటిలో మురుగునీటిని కలపడం సరికాదని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# ఇశాన్వీ నుంచి బయటకు వచ్చాం

## నోటీసులపై 27న వివరణ ఇస్తాం

## విజయవాడ ఎంపి కేశినేని చిన్ని

**విజయవాడ,**

ఇశాన్వీ, కేశినేని డెవలపర్స్ సనీస్థలు కలిసి చేసిన రియల్ ఎస్టేట్ సంస్థకు ఈడీ అధికారుల నుంచి ఓ నోటీసు వచ్చిందని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. ఆ కంపెనీకి వచ్చిన నోటీసుపై ఈనెల 27వ తేదీన వివరణ ఇస్తామని పేర్కొన్నారు. పక్క పక్క సైట్లు ఉండటంతో రాజ్ కసిరెడ్డికి సంబంధించిన ఇశాన్వీ సంస్థతో 2021లో రియల్ ఎస్టేట్ చేసేందుకు ప్రైడ్ ఇన్‌ఫ్రా సంస్థ ఏర్పాటు చేశామని ప్రస్తావించారు. ఆ సంస్థ ద్వారా రూ. 35 లక్షల లావాదేవీలు జరిగాయని తెలిపారు. సోమవారం విజయవాడలో కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడారు. రాజ్ కసిరెడ్డి సంగతి తెలిశాక 2022లోనే.. ఆ కంపెనీ నుంచి బయటకు వచ్చేశామని కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు. ఆ లావాదేవీకి సంబంధించే ఈడీ అధికారులు సమాధానం కోరుతూ నోటీసు పంపించారని వెల్లడించారు. ఆర్కిటెక్ ఫీజు కోసం చేసిన రూ. 35లక్షల ట్రాన్సాక్షన్ తప్ప ఇంకేమి జరగలేదని ఈడీ అధికారులకు చెబుతామని తెలిపారు. లిక్కర్ స్కామ్‌లో తన భార్యకు నోటీసులు వచ్చినట్లు వచ్చిన ఆరోపణలు అవాస్తవమని అన్నారు. అప్పుడు పెట్టిన కంపెనీలో తన భార్య ఒక డైరెక్టర్ మాత్రమేనని తేల్చిచెప్పారు. ఆ కంపెనీకి నోటీసు వచ్చిందే తప్ప.. తన భార్యకు ఎలాంటి నోటీసు రాలేదని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

# పవన్‌తో పోలవరం ఎమ్మెల్యే భేటీ

## నియోజకవర్గ అభివృద్ధి తదితరాలపై చర్చ

## అభివృద్ధి పనులను సకాలంలో పూర్తిచేయాలని సూచన

**అమరావతి,**

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా.. పోలవరం ఎమ్మెల్యేగా ఆయన పని తీరుపై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. పోలవరం నియోజకవర్గం పరిధికి సంబంధించి పార్టీ దృష్టికి వచ్చిన విషయాలు, ఆరోపణలపై ఎమ్మెల్యేను పవన్ వివరణ అడిగినట్లు తెలుస్తోంది. తన వ్యక్తిగత విషయాలను కుటుంబ సభ్యులతో కలిసి కూర్చొని చక్కదిద్దుకొనేందుకు కొంత గడువు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరగా.. నాలుగు వారాల్లోగా చక్కదిద్దుకోవాలని పవన్ సూచించినట్లు సమాచారం. పోలవరం నియోజకవర్గంలో పంచాయతీల్లో అభివృద్ధి పనులకు ఇప్పటి వరకు రూ. 147 కోట్లు కేటాయించారు. ఆ పనుల పురోగతిపైనా డిప్యూటీ సీఎం సమీక్ష చేశారు. పనుల సకాలంలో వేగంగా పూర్తి చేయకపోవడంపై పవన్ ప్రశ్నించారు. అధికారులను సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేస్తానని, వ్యక్తిగత వ్యవహారాలు చక్కదిద్దుకోవాలని సూచించినట్లు సమాచారం.

# అధికారంలోకి వస్తామని పగటి కలలు

## కులాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం

## జగన్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే ధూళిపాళ్ల

**గుంటూరు,**

కులాల మధ్య చిచ్చుపెట్టడమే వైకాపా నేతల పని అని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు. వైకాపా హయాంలో బడుగువర్గాలపై దాడులు చేశారని అన్నారు. గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా వ్యతిరేక చర్యల వల్లే సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీని 11 సీట్లకు పరిమితం చేశారని విమర్శించారు. ప్రజల తీర్పు చూసిన తర్వాత కూడా వైకాపా నేతల్లో మార్పు రాలేదు. వివాదాలు సృష్టించి యువతను కేసుల్లో ఇరికిస్తున్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారని మండిపడ్డారు. ఐదేళ్ల పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలను ధ్వంసం చేశారు. జడ్జిలు, వాళ్ల కుటుంబసభ్యులపైనా దుష్ప్రచారం చేశారు. మాట వినలేదని అనేక మందిని హత్య చేశారు. ప్రజలు అధికారం ఇవ్వలేదనే అక్కసుతో దాడులకు పాల్పడుతున్నారు. ఎక్కిడికి వెళ్లినా డ్రామాలు ఆడటమే వైకాపా నేతల పని అని ధూళిపాళ్ల అన్నారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కులాల మధ్య చిచ్చుపెట్టడమే జగన్ అండ్ కో పని అని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో బడుగువర్గాలపై దాడులు చేశారని ఆరోపించారు. ప్రజల తీర్పు చూసిన తర్వాత కూడా వైసీపీ నేతల్లో మార్పు రాలేదని ఎమ్మెల్యే ధూళిపాళ్ల ÷ర్ అయ్యారు. వివాదాలు సృష్టించి యువతను పలు కేసుల్లో ఇరికిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ అండ్ కో మళ్లీ అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలను ధ్వంసం చేశారని ఆరోపించారు. జడ్జిలు, వాళ్ల కుటుంబసభ్యులపైనా కూడా దుష్ప్రచారం చేశారని ఆగ్రహించారు. జగన్ అండ్ కో మాట వినలేదని అనేకమందిని హత్య చేశారని ఆరోపించారు. ప్రజలు అధికారం ఇవ్వలేదనే అక్కసుతోనే ఈ దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడికి వెళ్లినా డ్రామాలు ఆడటమే వైసీపీ నేతలు పనిగా పెట్టుకున్నారని సెటైర్లు గుప్పించారు. మొక్కజొన్న రైతన్నలకు న్యాయం చేయాలని అడిగితే తప్పు లేదని.. కానీ రైతుల పేరుతో దీక్ష పెట్టి తనపై, సంగం డెయిరీపై వైసీపీ నేతలు విమర్శలు చేశారని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ దుయ్యబట్టారు. గత 15 ఏళ్లుగా డెయిరీ అవసరాల కోసం మొక్కజొన్న కొంటున్నామని ప్రస్తావించారు.

# జగన్ కుటుంబ రాజకీయం అందరికీ తెలిసిందే

## ఇప్పుడేమో అహింసావాదిలా పోజులు కొడుతున్నాడు

## వారు ఎన్ని హత్యలు చేశారో రాయలసీమ గడపగడపకూ తెలుసు

## జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి,**

గొడ్డలి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కొత్తగా తాను చాలా అమాయకుణ్ణి, అహింసావాదిని అంటూ మాట్లాడుతున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ చురకలు వేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ పూర్వీకుల చరిత్ర, ఆయన చరిత్ర ఏంటి అనేది ప్రపంచంలో అందరికీ తెలుసన్నారు. ఎన్ని దారుణాలు చేశారో, ఎన్ని హత్యలు చేశారో రాయలసీమలో ఏ గడపని అడిగినా చెప్తారని అన్నారు. రాజారెడ్డి రాజ్యాంగం గురించి ఎవరిని అడిగినా కథలు కథలుగా చెప్తారని వ్యాఖ్యానించారు. అటువంటి రాజారెడ్డి పోలికలు తనకొచ్చాయని చెప్పుకున్న వ్యక్తి జగన్ అంటూ దుయ్యబట్టారు. గొడ్డలి పార్టీ అధ్యక్షుడు చేసిన అరాచకాలు కళ్లారా చూశామని మంత్రి అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అధికారాన్ని అడ్డంపెట్టుకుని.. తన వ్యాపారానికి అడ్డుగా ఉన్న ప్రతి ఒక్కరినీ హతమార్చారని జగన్‌పై మంత్రి ఆరోపణలు గుప్పించారు. పరిటాల రవితో సహా ఎంతోమందిని హత్య చేశారన్నారు. అమరనాథ్ గౌడ్, సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం విషయంలో ఏమైందో అందరికీ తెలుసన్నారు. 'తల్లిని తరిమేశాడు.. చెల్లిని ఆస్తి కోసం తరిమేశాడు.. అతని వ్యక్తిత్వం అలాంటిది' అంటూ వ్యాఖ్యానించారు. బాబాయ్ హత్య కేసుపై సీబీఐ వచ్చి ఎంక్వైరీ చేస్తుంటే.. తన పార్టీ ఎంపీని కాపాడేందుకు సీబీఐ అధికారులపైనే దాడి చేసి తరిమేశారని మండిపడ్డారు. వైఎస్ సునీత ఆవేదన కనిపించటం లేదా అని మంత్రి ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా చేసిన ఐదేళ్లలో బాబాయ్‌ను హత్య చేసిన వ్యక్తిని కనుక్కోలేకపోయారా అని నిలదీశారు. తప్పుదోవ పట్టిద్దామనుకుంటే నమ్మే స్థితిలో ఏపీ ప్రజలు లేరన్నారు. ఇప్పుడు ఆ 11 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని అన్నారు. 'ఈరోజు రాష్ట్రం సుభిక్షంగా ఉంది. పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. యువత హ్యాపీగా ఉంది. ఉద్యోగాలు వస్తున్నాయి. అభివృద్ధి, సంక్షేమం జరుగుతోందన్న ఆనందంలో ప్రజలు ఉన్నారు' అని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

4
నల్లగొండ
బుధవారం,
27 మే 2026

న్యూస్ వార్
వార్తా పత్రిక

# ప్రైవేట్ పాఠశాలలలో ఫీజుల దోపిడీని, స్టేషనరీ వ్యాపారాన్ని అరికట్టండి



**చౌటుప్పల్ మే 26 (న్యూస్ వార్)**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ మేరకు ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇన్చార్జ్ ఎంఈఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు దాసరి ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు మరియు కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయి. పాఠశాలలు ఇంటర్నేషనల్ సీబీఎస్సీ ఐసీఎస్సీ రకాల పేర్లతో అదనపు ఫీజులు వసూలు చేయడం వల్ల మధ్యతరగతి మరియు పేద కుటుంబాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, ప్రైవేటు విద్యాసంస్థల ఫీజులను నియంత్రించే ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని, ప్రతి విద్యాసంస్థ ఫీజు వివరాలను పారదర్శకంగా ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని. వారు అన్నారు అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో స్టేషనరీ వ్యాపారాన్ని అరికట్టాలని జిల్లా విద్యాధికారి అండదండలతో పర్మిషన్ లేని పాఠశాలలు నడుస్తున్నాయని, పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం అండగా నిలుస్తున్న తీరు సరికాదని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్సం సృజన, చౌటుప్పల్ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్ మణికంఠ ,శీను, మొదలైన వారు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లి ఆదేశాలతో రైతులకు తీవ్ర అన్యాయం

**మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి**

మంత్రి జూపల్లి ఆదేశాలకు భయపడి అధికారులు నాగర్ కర్నూల్ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని మాజీ శాసన సభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం తాడూర్ మండలం పరిధిలోని ఇంద్రకల్ గ్రామ శివారులోని మణికంఠ కాటన్ మిల్లు గోదాం దగ్గర మొక్కజొన్న, ధాన్యం బస్తాల లోడింగ్, అన్ లోడింగ్,పరిస్థితిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.రైతులు ఎదుర్కొంటున్న అన్‌లోడింగ్ సమస్యను తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నేరుగా గోదాంకు వెళ్లి రైతుల ధాన్యాన్ని అన్‌లోడింగ్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి సంబంధించిన మొక్కజొన్న ధాన్యం అన్‌లోడ్ చేయకుండా కేవలం మంత్రి జూపల్లి ఆదేశాలతో కొల్లాపూర్‌కు చెందిన దళారుల ధాన్యాన్ని అన్‌లోడ్ చేస్తున్నా స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.కొల్లాపూర్‌కు చెందిన 30 లారీల ధాన్యం అన్‌లోడ్ చేశారని ఆరోపించారు. ప్రభుత్వం దళారుల వ్యవస్థకు మద్దతిస్తుందని తెలిపారు. రైతుల పంటను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల వివక్షత చూపితే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. గోదాం వద్ద ఉన్న రైతులకు, డ్రైవర్స్‌కు స్వయంగా భోజనం తెప్పించి పెట్టారు. ఆయన వెంట పలువురు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో 24 ఏళ్ల వ్యక్తికి 20 ఏళ్ల జైలుశిక్ష

పోక్సో కేసు లో పుదుచ్చరికి చెందిన 24 ఏళ్ల నిందితుడికి స్థానిక ప్రత్యేక కోర్టు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షను విధించింది. మంగళవారం స్పెషల్ కోర్టు ఆ ఆదేశాలు జారీ చేసింది. స్పెషల్ కోర్టు జడ్జ్ ఎండీ సుమతి ఆ ఆదేశాలు ఇచ్చారు. ఆర్ ఎజిలరసన్ అలియాస్ బాంబ్ ఎజిల్ అనే వ్యక్తి.. 2023లో 15 ఏళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. పుదుచ్చరిలోని అరుంపర్తపురంలో బాలికపై లైంగిక దాడి చేశాడు. ఆ కేసులో ఇవాళ స్పెషల్ కోర్టు తీర్పును ఇచ్చింది. బాధితురాలికి 4 లక్షల నష్ట పరిహారాన్ని ఇవ్వాలని కూడా కోర్టు తన ఆదేశాల్లో స్పష్టం చేసింది.

## నల్లగొండలో విస్తృత కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్..

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో 200 మంది పోలీసుల తనిఖీలు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో మంగళవారం తెల్లవారుజాము నుంచి విస్తృత స్థాయిలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ ప్రత్యేక తనిఖీల్లో సుమారు 200 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.పట్టణంలోని పలు కాలనీలు, అనుమానిత ప్రాంతాలు, లాడ్జీలు, అద్దె గదులు తదితర ప్రాంతాల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అలాగే రైల్వే స్టేషన్, బస్టాండ్, ప్రధాన కూడళ్లు వంటి రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అనుమానాస్పద కదలికలను పరిశీలించారు.ఈ సందర్భంగా అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వివరాలను సేకరించి పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సరైన పత్రాలు, రిజిస్ట్రేషన్ లేని పలు వాహనాలను స్వాధీనం చేసుకుని సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

# ఉమ్మడి పాలమూరు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి తీరుతాం: మంత్రి జూపల్లి

ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించి తీరుతామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. మంగళవారం ఆయన నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల పరిధిలోని పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నార్లాపూర్ రిజర్వాయర్ పంప్ హౌస్, ప్యాకేజీ–3, ఏదుల పంప్ హౌస్, కుమ్మెర తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తయ్యాయని బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న వాదనలు పచ్చి అబద్ధాలని మంత్రి జూపల్లి మండిపడ్డారు. కనీస పనులు చేపట్టకుండా, క్షేత్రస్థాయి వాస్తవాలను విస్మరించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న వారు ఏ ముఖం పెట్టుకుని పాదయాత్రలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో రూ. 80 వేల కోట్ల అంచనాలతో ఈ ప్రాజెక్టును ప్రారంభించి, రూ. 35 వేల కోట్లు మంజూరు చేసినట్లు చెప్పినప్పటికీ, పదేళ్లలో ఖర్చు చేసింది కేవలం రూ. 27 వేల కోట్లు మాత్రమేనని ఆయన వెల్లడించారు. లక్ష కోట్ల రూపాయలతో పూర్తి కావాల్సిన ఈ ప్రాజెక్టుకు కనీసం ప్రధాన కాలువలు, డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థను కూడా నిర్మించకుండా అసంపూర్తిగా వదిలేశారని విమర్శించారు. ఎన్నికల సమయంలో రాజకీయ లబ్ధి కోసమే ఆర్భాటంగా నార్లాపూర్ వద్ద ఒక పంపును గంటపాటు నడిపించి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. వాస్తవానికి అక్కడ బిగించాల్సిన తొమ్మిది మోటర్లలో ప్రస్తుత ప్రభుత్వం కేవలం మూడింటిని మాత్రమే బిగించిందని, మిగతా ఐదింటిని తక్షణమే బిగించాల్సి ఉందని స్పష్టం చేశారు.ఈ ప్రాజెక్టు ద్వారా 90 టీఎంసీల నికర జలాలను వినియోగంలోకి తీసుకువచ్చి, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల పరిధిలోని 4.60



లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వివరించారు. పనులు చేపట్టే క్రమంలో మిషన్ భగీరథ నీటి సరఫరాకు ఆటంకాలు ఏర్పడుతున్నప్పటికీ, ఆ సమస్యలను అధిగమిస్తూ యుద్ధప్రాతిపదికన ప్రాజెక్టును పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. నార్లాపూర్ నుంచి ఉద్దండాపూర్ వరకు పెండింగ్‌లో ఉన్న ప్రధాన కాలువల పనులను పూర్తి చేసి, మొత్తంగా 12 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు.మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పట్ల కూడా గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించిందని జూపల్లి ఆరోపించారు. 4.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందాలంటే కనీసం 25 టీఎంసీల నిల్వ సామర్థ్యం ఉండాలని, కానీ ప్రాజెక్టు కింద ఉన్న రిజర్వాయర్ల సామర్థ్యం 4 టీఎంసీలు మాత్రమే ఉండటం వల్ల 40 వేల ఎకరాలకు మించి నీరందే పరిస్థితి లేదన్నారు. బీఆర్ఎస్ పాలకులు ఒక్క రిజర్వాయర్‌ను కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. జూరాల, నెట్టెంపాడు, భీమా, కోయిలసాగర్ ప్రాజెక్టులకు కూడా సరైన నీటి నిల్వ సామర్థ్యం లేక జిల్లా రైతాంగం ఇబ్బందులు పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు ప్రాజెక్టులను విస్మరించి ఇతర ప్రాంతాలపైనే గత ప్రభుత్వం దృష్టి పెట్టిందని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టుల పరిస్థితులను స్వయంగా సమీక్షించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చే వారం జిల్లాలో పర్యటించనున్నట్లు మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు.కల్వకుర్తి ప్రాజెక్టు ద్వారా అచ్చంపేట, వనపర్తి, కల్వకుర్తి, కొల్లాపూర్ నియోజకవర్గాల్లోని చివరి ఆయకట్టు వరకు నీరందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి ఉద్ఘాటించారు. 4.60 లక్షల ఎకరాలకు 4,600 క్యూసెక్కుల నీటిని తరలించేందుకు ఎల్లూరు, సింగోటం, గుడిపల్లి వరకు మట్టికట్టలను సరిచేయాల్సి ఉందని తెలిపారు. ప్యాకేజీ–3 పెండింగ్ పనులన్నీ పూర్తి చేసి, రైతాంగానికి సాగునీటి ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారాలు చూపుతామని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు.

# హైదరాబాద్‌కు మరో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్: మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణ రాజధాని హైదరాబాద్ నగరానికి మరో ప్రతిష్టాత్మక గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ) రానుంది. అమెరికాకు చెందిన ప్రముఖ బయోటెక్నాలజీ దిగ్గజ సంస్థ 'రిజెనెరాన్' హైదరాబాద్‌లో తమ మొట్టమొదటి అంతర్జాతీయ జీసీసీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఈ మేరకు ఒప్పందం కుదిరింది. రిజెనెరాన్ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బారీ కోవల్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ సీఈఓ సర్వేష్ సింగ్ ఈ అవగాహన ఒప్పంద పత్రాలను (ఎంఓయూ) మార్చుకున్నారు.న్యూయార్క్‌లోని ట్యారీటౌన్ ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న రిజెనెరాన్ సంస్థకు ఐర్లాండ్, బ్రిటన్, జర్మనీ, నెదర్లాండ్స్ వంటి దేశాల్లో కార్యాలయాలు, తయారీ కేంద్రాలు ఉన్నాయి. అయితే, అమెరికా వెలుపల ఆ సంస్థ ఏర్పాటు చేస్తున్న మొట్టమొదటి గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ హైదరాబాద్‌లోనే కావడం విశేషం. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ నైపుణ్యం కలిగిన మానవ వనరులు అందుబాటులో ఉండటం వల్లే అగ్రశ్రేణి గ్లోబల్ కంపెనీలు హైదరాబాద్‌ను తమ గమ్యస్థానంగా ఎంచుకుంటున్నాయని



హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్న ఈ సెంటర్ ఒక ప్రత్యేకమైన ప్రపంచ స్థాయి హబ్‌గా పనిచేస్తుందని మంత్రి వివరించారు. కంపెనీకి చెందిన గ్లోబల్ ఆపరేషన్స్‌ను సమన్వయం చేయడంతో పాటు.. క్లినికల్ ట్రయల్ ఆపరేషన్స్, అడ్వాన్స్‌డ్ డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఇంజనీరింగ్, కమర్షియల్ అనలిటిక్స్ వంటి ఉన్నత స్థాయి డిజిటల్ సేవలను ఈ కేంద్రం ద్వారా అందించనున్నట్లు తెలిపారు. ఈ సెంటర్ ఏర్పాటుతో ఐటీ ఇంజనీర్లు, టెక్నాలజీ నిపుణులకు భారీ సంఖ్యలో ఉన్నత స్థాయి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో దాదాపు 450 గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు ఉన్నాయని, ముంబై, ఢిల్లీ, చెన్నై వంటి నగరాలను వెనక్కి నెట్టి దేశంలోనే రెండవ అతిపెద్ద జీసీసీ గమ్యస్థానంగా హైదరాబాద్ అవతరించిందని మంత్రి శ్రీధర్ బాబు గుర్తు చేశారు. బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏఐ, డేటా సైన్సెస్, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో తెలంగాణలో ఉన్న బలమైన ఎకోసిస్టం అంతర్జాతీయ సంస్థలను విశేషంగా ఆకర్షిస్తోందన్నారు. పరిశోధనలు, తయారీ, మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, జీనోమ్ వ్యాలీ విస్తరణ, రాబోయే గ్రీన్ ఫార్మా సిటీ వంటి ప్రాజెక్టులతో రాష్ట్రంలో లైఫ్ సైన్సెస్ ఎకోసిస్టం మరింత బలోపేతం అవుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రిజెనెరాన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బారీ కోవల్, రిజెనెరాన్ జీసీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజీవ్ ఓనాట్, కంపెనీ ఇతర ప్రతినిధులు, రాష్ట్ర పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## డీజీపీ సీవీ ఆనంద్‌ని కలిసిన ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు

జనసేన, పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు చేసిన వ్యాఖ్యలపై ఏపీ పోలీసులు అరెస్ట్ చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. ఆంధ్రా పోలీసులు వచ్చి అరెస్ట్ చేస్తారన్న వార్తల నేపథ్యంలో నాగేశ్వర్ రావు ఇంటి వద్ద తెలంగాణ పోలీసులను మోహరించారు. ఈ నేపథ్యంలో నాగేశ్వర్ రావు తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌ను కలిశారు. తనకు భద్రత కల్పించాలని డీజీపీని కోరారు.కాగా, తెలంగాణ రాష్ట్రంలో అరెస్ట్ చేయాలంటే ఇక్కడి పోలీసుల అనుమతి ఉండాలని, లేకపోతే అది అక్రమ అరెస్టుగా పరిగణించాల్సి వస్తుందని విశ్లేషకులు అంటున్నారు.ఈ నేపథ్యంలో తెలంగాణ పోలీసులు అరెస్టుకు అనుమతి ఇస్తారా లేక అరెస్టును అడ్డుకుంటారా అని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఒకవేళ అరెస్ట్ చేసేందుకు వస్తే హైకోర్టులో అరెస్ట్ కాన్సిల్ చేసేందుకు రిట్ పిటిషన్ దాఖలు చేసే ఆలోచనలో ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు ఉన్నట్లు సమాచారం.

## పోక్సో కేసులో కీలక పరిణామం.. బండి భగీరథ్ పోలీస్ కస్టడీకి కోర్టు అనుమతి

తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన పోక్సో కేసు నిందితుడు బండి భగీరథ్ కు ఉచ్చు మరింత బిగుస్తోంది. ప్రస్తుతం చంచల్గూడ జైలులో రిమాండ్లో ఉన్న భగీరథ్ ను విచారించేందుకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోర్టు పోలీసులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నిందితుడిని పోలీస్ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు దాఖలు చేసిన పిటిషన్ పైన విచారణ జరిపిన న్యాయస్థానం.. మూడు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అనుమతిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించారనే తీవ్ర ఆరోపణలపై బండి భగీరడ్ పై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో పోక్సో సహా పలు సెక్షన్ల కింద కేసులు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసులో మరింత సమాచారాన్ని, కీలక ఆధారాలను రాబట్టేందుకు నిందితుడిని కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరారు. అనుమతితో రేపటి (బుధవారం) నుంచి మూడు రోజుల పాటు పోలీసులు భగీరథ్ను పోలీసులు విచారించనున్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ అశోక్ సాటి మనిషిగా స్పందించిండు.. రైతు కుటుంబం నుంచి వచ్చిన బిడ్డ : హరీశ్ రావు

:

జగిత్యాల ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్న అశోక్‌ను సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. జగిత్యాలలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పెట్రోల్, డీజిల్ ధరల పెంపునకు నిరసనగా ధర్నా చేస్తుండగా.. పెట్రోల్, డీజిల్ రేట్ల గురించి తర్వాత ఆందోళన చేయొచ్చు కానీ.. ముందు వడ్లు కొనండి అని చెప్పినందుకు జగిత్యాల ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌ను విధుల నుండి తొలగించారని తెలిసిందే.ఈ నేపథ్యంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. ఆయన డ్రైవరే కావొచ్చు. కానీ సాటి మనిషి. ఒక వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన బిడ్డ. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన బిడ్డగా రాష్ట్రంలోని రైతులు బాధపడుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఆయన ఒక మాట మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు పెట్రోల్, డీజిల్ ధరలు పెంపుపై ధర్నా చేస్తున్నరు. అటువైపుగా బస్సు నడుపుతున్నటువంటి డ్రైవర్ అశోక్ ప్రజా సమస్యల మీద స్పందించిండు. ధర్నా బాగానే చేస్తున్నరు కానీ రైతులు ఆగమైతున్నరు.. వడ్లు కొనుండ్రి, మక్కలు కొనుండ్రి అని సాటి మనిషిగా స్పందించిండు. ఒక రైతు కుటుంబం నుంచి వచ్చిన బిడ్డగా.. రైతు కష్టాలు తెలిసిన వ్యక్తిగా వడ్లు, మక్కలు కొనుండ్రి అని చెప్పుడు తప్పా..? అని ప్రశ్నించారు. ప్రజలకు ప్రజాస్వామ్యంలో డా బాబా సాహెబ్ అంబేద్కర్ మనందరికీ మాట్లాడే స్వేచ్ఛనిచ్చారు. ఒక డ్రైవర్‌గా ఆయన స్పందిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక నియంతృత్వ వైఖరితో డ్రైవర్‌ను సస్పెండ్‌చేశారు. ఆ సస్పెండ్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని మేం డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆయన ఏ రాజకీయ పార్టీకి సంబంధించిన వ్యక్తి కాదు వెంటనే అతని సస్పెన్షన్ ఎత్తివేయాలి. సస్పెన్షన్ ఎత్తివేయకపోతే అశోక్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది, అతని తరఫున న్యాయపోరాటం కూడా చేస్తామని హెచ్చరించారు.

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,